1959—మా స్వర్ణోత్సవ సంవత్సరము




విజయా కెమికల్స్..... మద్రాసు-7.

ప్రశస్తమైన కాఫీ పొడరు

Fresh, Fragrant & Delicious

ఆంధ్రా కాఫీ పౌడరు

ANDHRA Coffee

ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ, గుంటూరు.

Quality is our Motto

స్వచ్ఛమైనది

శ్రేష్ఠమైనది

బ్రాంచీలు:- బ్రాడీపేట, బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట, నిడుబ్రోలు.

ఆంధ్రా కాఫీ ఇండస్ట్రీ

H. O. పట్నం బజారు - గుంటూరు-1

# కమలం-కనకం

వంచి బయటికిలాగి తువ్వాల్లా ఆవీ అందించింది.

'వెధవది ఇంటిదగ్గరయితే ఏ వస్తువయినా వెతుక్కోలేక చస్తున్నాననుకో.'

'పోనీ ఇడికి చొక్కా తొడుక్కోవడం మరిచిపోయి వెళ్ళకుంటే చాలులే.' అని నవ్వింది కమలం.

అతి ఉత్సాహంలో ఎంతసేపు సబ్బు రుద్దుకున్నానో నాకే తెలియలేదు.

* * *

లచ్చువడ్డన..భోజనం అయిందనిపించుకుని వచ్చి పరుపుమీద నడుం వాల్చాను కాని భుక్తాయాసం బాధగాని కునుకుగాని లేదు. ఏమిటో లచ్చు యింతగా మారిపోయింది. ఎత్తు మడమల జోడు దగ్గరనుంచి తలనూనెల దాకా ప్రతీవస్తువుకోసం బోలెడు డబ్బు ఖర్చు పెట్టించే హైస్కూలుపిల్ల లచ్చు వేరూ, గొప్పకిపోయో, మర్యాదకోసమో అయినా నాకు శుభ్రంగా తిండిపెట్టక కొసరి కొసరి అయినా వడ్డించినలచ్చు వేరూనా! అసలు కమలం ఎలా ఉండగలుగోంది ఇక్కడ!

సున్నితమైన శబ్దం-పూరీలు ఒత్తుతున్న కమలం బంగారపుగాజుల చిరుసవ్వడి అది-వినవస్తూవుంటే లేచి వంటింట్లోకి వెళ్ళాను. పీట వాల్చుకు కూర్చుంటూ ఉంటే కమలం చిరునవ్వు నవ్వింది.

'ఏం సూర్యం అప్పుడే ఆకలేస్తోందా?'

'ధా. ఇప్పుడేగా అన్నం తిన్నది?' అన్నాను.

'పోనీ తిన్నట్టు జ్ఞాపకం ఉండిగద. లచ్చువడ్డిస్తే తిన్నట్టే. అయినా ఇంకా నూకుడయినా కుంపటిమీద కెక్కించండే నువ్వొచ్చి కూర్చుంటే చేసేం పెట్టేది నీకు?'

'నీ తియ్యటి కబుర్లు రెండు పెడితే చాలదా కమలం?'

కమలం ఆనందంతో ఉక్కిరిబిక్కిరయి పోతుంది. అన్నం ఎరగనివాడు పాయసం పుచ్చుకున్నట్టు.

'నువ్వెక్కడుందు కుంటున్నావు కమలం మా అన్నయ్య దగ్గరనుంచి వచ్చేసి? అసలే గాను ఆమె ఎంత సుఖానికి అలవాటు పడిందో తెలిసిన నేను.

కమలం నవ్వి పనిలో ఉంది.

'ఏం అక్కడికూడా ఇలాగే వుందా?' అని తిరిగి ప్రశ్నించాను. నా ఆగుర్గా ఆమె ఏమనుకుంటుందో అన్న సంశయానికి తావివ్వలేదు.

'ఎలా వుంటేనేం? తిండికా, ఏంతినాపోయింది. మనసిచ్చి మాట్లాడేవాళ్లే లేరు

# ★ కమలం - కనకం ★

ఈ లేఖలని సానుభూతితో చదువుతాను. కాని వాళ్ళకేం చెప్పాలో తోచదు. రచన చేయడానికి కూర్చొనేముందు 'చిటికెడు ప్రకృతివర్ణన, అరవీసె ఆదర్శం మున్నగు కావలసిన సామాన్లని కూర్చుకుని గాని, 'చేయువిధానం' తెలుసుకుని గాని కూర్చోను. రాయడం నాకో సరదా కాదు; రాయకుండా ఉండలేకపోవడం ఓ యమయాతన.

సాహితీవ్యాసంగం ఇలా ఎక్కువవుతున్న కొద్దీ, పాకకళలో శ్రద్ధతగ్గి ఉడికీ ఉడకని మెతుకులూ కొరికి బడికి పోవలసిన రోజు లెక్కువయాయి. పరధ్యానంవల్ల ఏ వస్తువు కావాలన్నా వెతుక్కోవడంతోనే సరిపోతోంది.

పెళ్ళి చేసుకుంటేనో, అనుకున్నాను. పెళ్ళాడితే. ఆ వచ్చే భార్యామణి అన్నం శుభ్రంగా ఉడికించి కావలసిన వస్తువులని అందిస్తూ వుంటుందనిగాదు. అవి జరగక పోవడంవల్ల కలిగే చికాకుని చూపించడానికైనా ఓ మనిషి ఎదురుగా ఉంటుంది కదా అని.

నా ఉద్దేశం పసిగట్టి మా బడిలో అక్క పెద్దలు రాయబారం నడిపింది. 'ఆ పిల్లో డబ్బులు, మనోవ్వ డబ్బులు తెస్తున్నారు కదా; ప్రయివేటువల్ల...' ఇలా మా పెళ్ళివల్ల పెరిగే ఆదాయంగురించి వినలేక ఉన్న పళంగా చేసుకోవస్తే బాగుండుననుకున్నాను.

ఇంకో సంబంధం చూశాను. వీణ ఆయుధంతో సంగీతాభిరుచిని హత్య చేయించడాలూ, నడిపించి ఆడదాన్ని 'హంసయాన, గజయాన' అన్న కవులెంత మూర్ఖులో నిరూపించడాలూ జరిగాయి. అబ్బ! బయట పడ్డాక నానవాళికి సహస్ర యోగ్యతా పత్రాలు ఇచ్చేసుకోకుండా ఉండలేకపోయాను.

హైదరాబాద్ నుంచి నేనెరుగున్న ఓకాయన ఉత్తరం రాశాడు. 'మీరింకా రాస్తున్నారని తెలిసి సంతోషించాను. చెప్పకోకూడదు గాని, మా అమ్మాయి చి. భారతి గొప్ప రచయిత్రి. 223 పేజీలంత కథలు అచ్చయాయి. నీ పనిలో చాలా సహాయకారిగా ఉంటుంది. ప్రసిద్ధులతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపి నీ రచనలమీద వారి అమూల్యాభిప్రాయాలని సంపాదించడంలోనూ, పుస్తకాలని చదివి భావాలని సేకరించడంలోనూ...' ఇంక చదవలేకపోయాను. అంత సహాయాన్ని పొందగల యోగ్యత నా కెక్కడిది?

ఓ యింటివాణ్ణి అవుదామన్న యిచ్ఛ కోర్కె ఆశయంగా మిగిలిపోయి ఊరుకుంది.

ఈ సెలవుల్లో రమాకాంత్ ఓ సారి రమ్మనిరాస్తే బయలుదేరాను.

* * *

మా మేనమామకొడుకు ఇంటికి వెళ్ళి వస్తే వల్లా గట్టునపడ్డ చేపలా అవుతుంది నా పరిస్థితి. ఆ వాతావరణంలో నాకు ఊపిరి ఆడదు. గంపెడు పిల్లలుగల యిల్లు. ముద్దులు మూటగట్టే పిల్లల కబుర్లు విని ఆనందించలేని మొద్దుబారిన గుండె కాదు నాది. భయపడేదల్లా వాళ్ళ గోల, పెంకితనం. రమాకాంత్ సంగతికూడా నాకు బొత్తిగా సరిపడదు. అతనికి 'డబ్బు' తప్ప రెండో ఆలోచన లేదు.

నేను వెళ్ళిన మరునాటిఉదయం కాఫీలు తాగుతూవుంటే అన్నాడు: 'ఒరే సూర్యం, ఈ రోజు వెంకటం ఎండ్ వెంకటం కంపెనీ లాభాలున్నాయి—ఆ కాగాన్ని అంటుతున్నాయనుకో. మనకొక్క షేర్లు అందులో వుంటేనా! పోనివది, అప్పట్లో చేతులో సొమ్ములేక అయినుకున్న షేర్లే కొన్నాను......'

వంటింట్లో రమాకాంత్ భార్యకీ, పెద్ద కొడుక్కీ జరుగుతున్న యుద్ధం శిఖరాన్ని అందుకుంది. వెండికంచం గిరవాటు వేసిన శబ్దం.

"ఏమిట్రా ఆ తగవు?"

"మామూలేన్రా. మా పెద్దవాడికి, వాళ్ళమ్మకీ మధ్య తప్పగడిపేసే భగ్గుమంటుంది. కాఫీ యిమ్మంటాడనుకో, అది పెరుగన్నం తిను యిస్తానంటుంది. అంతే, వాడికి చిర్రెత్తుకొస్తుంది. దాన్ని నానా తిట్లూ తిడతాడు. నా వంతు కాఫీ నాకివ్వొద్దు అనిచెప్పి మరీ పుచ్చుకుని తిన్నగా వెళ్ళి గ్లాసెడు కాఫీ కాలువలో పారబోసి వస్తాడు. దైవేంత అలసత్వంఅయినా సహించుకోని మన ప్రభుత్వంలాటి వాడు కాదు వాడు. ఒక్క నిముషం అశ్రద్ధ చూపించిందో వాళ్ళమ్మ, అంతే బుద్ధి చెప్పాడన్నమాటే, ఇలాగే రోజూ ఏదో ఒకటి."

"అనుభవంలేని పదేళ్ళ పిల్లడిలో తంతం జాస్తీగా ఉంటుందిరా. అహంకారంవున్న మనుచు తల్లిలో కొడుకుని తన చెప్పు చేతల్లో ఉంచుకోవాలనే పట్టుదల ఎక్కువ. కొడుకురొక్క భావి అభివృద్ధి మీదనేగదా తన సౌఖ్యం సంతోషం ఆధారపడింది.

"పిల్లిద్దరి మన తత్వాలూ బాగా పరిశీలించానులే అందుకే సౌఖ్యం కలిగించుకోవడం మానేశాను......

'అక్కడికి మొన్న ఓ పది షేర్లకి అప్లయి చేశాను...'

పెద్దపిల్ల కమలాన్ని యీ గొడవకాదని ఆ...నూ, అదికాదని ఇదీతో వగమని కొల్చుకు తింటోంది.

కమలం లచ్చు ఇంటినుంచి వచ్చి ఇక్కడనే వుంటోంది. చిట్టిని ఎలా వదిలి వుండగలుగుతోందో ఆశ్చర్యంగానే వుంది అప్పటి వాళ్ళిద్దరి పొత్తూ చూసిన నాకు.

లైబ్రరీకి వెళ్ళాను.

తిరిగి వచ్చేటప్పటికి లచ్చు మొగుడికి జబ్బుగా ఉన్నట్టు ఉత్తరం వచ్చిందంది కమలం. చిట్టికి మూడేళ్ళయినా రాలేదు. వాడి అదృష్టం ఎలావుందో మరి. అన్నది.

కమలం కంఠంలో ఆదుర్దా, ఆమె ముఖంలో తల్లి కొడుకుకోసం పడే ఆవేదనా స్పష్టంగా కనవచ్చాయి. తనని తాను అదుపులో పెట్టుకోవాలన్న ప్రయత్నం కూడా వాటి సరసనే నుంచుంది.

లచ్చు మొగుడు చిన్నవాడు, పాపం.

'చిన్నబావకి మట్టుకు ఎటుతిరిగి ఏం వచ్చినా మనకి చాలా దెబ్బ' అంటున్నాడు రమాకాంత్.

'కాదుటండీ మరీ' అని అతనిభార్య వంత.

'కుటుంబం అంతా మన నెత్తిమీద పడుతుంది.'

'వదినె గారూ, ఇద్దరు పిల్లలూనూ'

'పసివాళ్ళ అనుకో—'

'పిల్లలకే ఎక్కువ కావాలి ఆముదం, ఆవుపాలు...'

'అదలావుంచి, తన అపరకర్మకయినా వాడ దమ్మిడీ నిలవ్వేసుకోలేదు. పెద్దబావ'

'అయ్యో ఆయన దద్దోదారి...'

వడవలో కమలం ముఖం చూశాను— 'ఆయనది అదోదారి కాదూ మరీ? ఆయన తన దారి తానుచూసుకోబట్టే మీ పేర ఇంత బేంక్ ఎక్కౌంటు పెరుగుతోంది. లాటి నిందాగర్భితమైన భావమేదైనా అక్కడ కనబడుతుందేమో అని కాని కమలం ఆమాట విననట్టే ఊరుకుంది.

మధ్యాహ్నం వేళ యిల్లు కొంత సందడి తగ్గివుంది. ఏదో రాద్దామని కూర్చున్నాను. కాని కలం 'నూగ్గురాళ్ళ, 'Of Poets first difficulties And the fruit of his life long labour Sing Heavenly Muse, Sing sing. అనీ, 'గోదావరి భారతదేశపు పవిత్రనదుల్లో ఒకటి' అనీ ఏవో పిచ్చిరాతలు రాస్తూ కాగితం తప్పింది.

కమలం గదిలోకి వచ్చింది. ఆమె రాకతో నా రాతగోల ఆగిపోతుందిగదా అని సంతోషించాను. ఆమె అలమరలో పిండిడబ్బా తీసుకు వెళ్ళిపోతూంటే, దిగజారిపోయి, వెనక్కి పిలుద్దామా అనుకున్నాను.

ఆమెవచ్చి నా కుర్చీదగ్గరగా కూర్చుంటూ 'చూశావా సూర్యం. వీళ్ళ జాగర్తలు! నేను వూళ్ళో లేనన్నాళ్ళూ ఓ ఒజ్జీముక్కయినా చెప్పకుండా యీ వెనకపెండి దాపరికం చేశారు. మా లేమయిందో,' అంటూ కళ్ళ

నాకు చూపించింది.

పురుగులు పట్టివుంది 'ఫలహారం అక్కర్లేనివాళ్ళు పిండి ఎందుకూ తెప్పించుకోవటం?' అన్నాను.

వాళ్లంతట వాళ్లేవి తెప్పించరు. నేనీ యింటికి వచ్చాక పోరి పోరి కావలసిన సరుకులన్నీ తెప్పిస్తున్నాను. మా యింట్లో నేనెప్పుడైనా బద్ధకించి ఫలహారం మానేసినా, ఆయనూరుకునేవారు కారు. నువ్వెరగవా ఏమిటి?'

'నీ తిండిసదుపాయం నువ్వే చూసుకోగల సొచ్చిందన్నమాట ఇక్కడ? పుల్లలా ఊరకే తయారవుతావా మరి?' అన్నాను జాలితో.

'ఎలా వుంటేనేం, సూర్యం? నేనీ యింట్లో బతికివున్నాననే గ్రహింపే వీళ్లకి లేకపోయిన తర్వాత?', అన్నది కమలం బరువుగా.

కమల నాదగ్గర కూర్చున్నది సెనగపిండిలో పురుగులని గూర్చి చెప్పడానికి మాత్రం కాదని తేలింది.

'నీ తెలివి తేటలతో ఎలాటి ఇంటినయినా చక్కదిద్దగల సమర్థత నీకుంది, కమలం. మా అన్నయ్య నువ్వొచ్చిన తరువాత తన యిల్లెలా నరిందో గుర్తించలేదే?'

'గుర్తిస్తే? వాడికీ, వాడివక్కీ నేనంటే అసూయా కోపవ్వూను. నోరు చేసుకుంటే దండుగంటాడు. ఆఖరికి చిట్టికి ఓ చొక్కా గుడ్డ కొనమని అయిదురూపాయలు పంపించుకోవడానికి కూడా నాకు హక్కులేదు. అన్నీ సమాప్తం అయిపోయిన నాలాటి నిర్భాగ్యపుజీవిని చూసి ఎవరికైనా అసూయ ఎట్లా కలుగుతుందో?'

నా కడుపులో దేవినట్టయింది. జీవితంలో ఏ ఆనందానికీ నోచుకోని యీ నవనీత హృదయని ఎందుకిలా నొప్పిస్తారు?

'డబ్బున్న దానివి, నీకు బాగా జరుగుతుందనుకున్నాను కమలం.'

'నా డబ్బు తీసుకు వేరె వెళ్లిపోతానేమో అనే భయం వాళ్లకి. ఉంటే అట్లాగే జరిగేదేమో.'

'పోనీ అట్లాగే చెయ్యరాదూ?'

'ఎక్కడికి పోను? ఒక్కత్తినీ వుంటే రేపొద్దున్న కాలూ చెయ్యీ వొంగితే ఎవరు చూస్తారు చెప్పు. లచ్చు దగ్గరుందామా అంటే అదీ అన్నయ్యామాస్తరే. కాస్త నోరారా మాట్లాడుతూ నేను ఇంతో అంతో తమకి ఉపయోగపడుతున్నానని గ్రహించి ఆదరించేవాళ్ళెవరున్నారు గనక?' తన కాంతివంతమైన కళ్లని నా ముఖం మీద ప్రశ్నార్థకంగా నిలిపి అన్నది కమలం.

నాకేం చెప్పాలో ఒకంతకి తోచలేదు. జవాబు దొరకనప్పుడు వేదాంతాన్ని ఆశ్రయించటం మామూలేగదా: 'ఏ కర్మకొద్దో భూలోకంలో పుట్టిన దేవతవి అక్కయ్యా నువ్వు. నువ్వింతవరకూ పడినకష్టాలు చాలు.

(61-వ పేజీ చూడండి)

ఈ అమోఘమైన
మత్స్య భోజనాన్ని
వండి రుచి చూడండి



6 పెద్ద బంగాళాదుంపలు, 1 ముల్లంగి దుంప, గుప్పెడు ఫ్రెంచి చిక్కుళ్లు, 2 పెద్ద చెంచాల రెక్స్ సలాడ్ సూస్. 5 లేక 6 కరివేపాకులు, 1 ఉల్లిపాయ సన్నగా తరిగిన ముక్కలు 1 కాఫీ కప్పుడు తొక్కతీసున్న పచ్చని బటానీలు, ఉప్పు 1 పెద్ద చెంచాడు కర్రీపౌడర్, ½ కప్పు పాలలో కలిపిన బ్రౌన్ అండ్ పాల్సన్ పేటెంట్ కార్న్‌ఫ్లవర్ 1 టీ చెంచాడు.

శుభ్రమైన కాయగూరలను, కోసి వాటిని బటానీలతో సహా పాత్రలో వేయండి. 1½ టీ కప్పుల నీళ్లు పోయండి. కర్రీ పౌడర్, కరివేపాకును దానిలో వేసి కలియబెట్టండి. రుచికోసం ఉప్పు కలిపి నీరు ఇగిరేవరకూ ఉడుకబెట్టండి. మరొక పాత్రయందు తరిగిన ఉల్లిపాయముక్కలను రెక్స్ సలాడ్ సూసులో దోరగా వేయించండి. దీనితో ఉడుకబెట్టిన కూరను వేసి, పాలు మొదలైనవి పోసి త్వరితంగా కలియబెట్టి, మూత వేసి పది నిమిషాలు ఉడుకనివ్వండి. పిమ్మట పళ్లెంలో వడ్డించండి.

ఇంగ్లీషు, హిందీ, లేక తమిళ భాషలలో మన్న ఉచితంగా ఇవ్వబడే, ఉత్సాహకరమైన కొత్త పిండివంటల పుస్తకము కోసం దిగువ కూపను పూరించి పంపండి.
(అక్కర్లేని భాషను కొట్టి వేయండి)

తపాలా ఖర్చుల నిమిత్తం 15 నయాపైసల తపాలాబిళ్లలను ఇందులో పంపియున్నాము.
మిస్టర్/మిసెస్/మిస............
..........
చిరునామా..........
..........
డిపార్టుమెంటు. APW 18
కార్న్ ప్రాడక్ట్సు కొ.
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
పోస్టు బాక్సు నం. 994, బొంబాయి-1.



బ్రౌన్ అండ్ పాల్సన్ కార్న్‌ఫ్లవర్ పేటెంట్ అయివున్నది. ఈ పరిశుద్ధాన్ని పరీక్షించండి: కాచి చల్లార్చిన ఒక గ్లాసుడు నీటిలో రెండు పెద్ద చెంచాల నిండుగా బ్రౌన్ అండ్ పాల్సన్ పేటెంట్ కార్న్ ఫ్లవర్ వేసి కలియబెట్టండి. 24 గంటల తరువాత పరిశీలించి చూస్తే ఏవిధమైన దుర్వాసన, వంకలు, హానికరమైన సూక్ష్మజీవులు, లేక పరిశుద్ధముగా నుండును. బ్రౌన్ అండ్ పాల్సన్ వారి ఇతర శ్రేష్ఠమైన సరకులు: రైస్లీ, కస్టర్డు పౌడర్. సువాసనకరమైన కార్న్ ఫ్లవర్.

కార్న్ ప్రాడక్ట్స కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశమునకు ఏజెంటు: వ్యార్ అండ్ కంపెనీ, లిమిటెడ్.

